# అనుమానం

"ఏమండీ! శాస్త్రిగారూ యిల్లు ఖాళీగా ఉందని విన్నాను. మాకు యిస్తారా?"

"ఆ! అవున్నాయనా! ఉంది! చాలా మంది అడిగారు కాని మంచివాళ్లనుచూసి యిద్దామని యింకా యివ్వలేదు. రండి లోపలకు! మీ కిచ్చేది పైభాగం! అదిగో ఆ కనిపిస్తున్న మెట్లమీంచి వెళ్ళి చూసుకోండి! బాగుంటే తీసుకోందురుగాని..."




"బాగానేఉంది! మరి అద్దిమాట!"

"అద్దిమాట మీకు తెలియనిది కాదు! లోగడ ఈగదికి 15 రూ యిచ్చేవారు. మీరు కూడా అలానే యివ్వండి.

"అలానేలెండి! రేపు మంచిరోజట! రేపు వస్తాము. తాళం యిప్పిస్తారా?"

"ఇందబాబూ!"

"వస్తాము!"

"మంచిదిబాబూ!"

*　　*　　*

"అరేరామూ! యిలారారా! అటుచూడు! అటురా గ్రుడ్డివెధవ! అటు అంటే యిటు చూస్తావేరా! ఆఅమ్మాయిచూడు! ఎప్పుడూ ఏదోపని చేస్తూవుంటుంది. నిన్న నేను ఈల వేస్తే వినిపించుకోనట్లే వుండి, ఏదో పని వున్నట్లు లోపలకు వెళ్ళిపోయింది. సర్దాగా లేదురా యిక్కడ. ఆయింట్లో వున్నప్పుడు బలేసర్దాగా వుండేది. ఈపిల్ల అందంగానే వుంటుందిగాని పొరపాటునైనా తలఎత్తి చూడదురా! వీళ్ళు వెళ్ళిపోతే బాగుండునురా!"

"బాగుందిరా నీగోడవ! నీకోసరమని వెళ్ళిపోతారా! నీకెప్పుడూ యిదేగోడవ! సినిమాకు పోదాంపద! అక్కడ చాలామంది ఆడాళ్ళు వుంటారు. చూద్దువుగాని!"

"ఏడిశావులే! నువ్వు మహాచూడనట్లు!"

"అందరం చూస్తాములే! కాని! నీఅంత పిచ్చి ఎవరికీ లేదు. పదు లేటైపోయింది"......

*　　*　　*

"శారదా! శారదా! ఏంచేస్తున్నావే! ఆదొడ్లో కాడీ వెధవలు! మేడమీద ఒకటే తిరుగుతున్నారు. కనిపట్టంలే?"

"నేను చూడలేదు. అయినా ప్రొద్దస్తమానం డాబామీద నేవుంటే ఎలా చావటం బాబూ! ఎక్కడా యిళ్ళు లేనట్లు యిక్కడికే వచ్చారు! నిన్న నేను రిబ్బను వుతుక్కుంటుంటే ఈలవేశాడమ్మ!"

"చాల్లే వూరుకో మీనాన్న వింటే నువ్వు అటే చూస్తూ కూచున్నావు కాబోలు అంటారు, అనుమానం మనిషి."

"నేనటు చూస్తేనే అలా ఉంటారేమిటి? వాళ్ల స్వభావమే అంత! స్వతంత్రం వుందని విర్రవీగుతారు. అందుమూలంగా ఎంత మందికి యిబ్బందో అని ఆలోచించరు.

నేను ఈ రెండుగదుల్లోనే వుండాలి. దొడ్లోకి వెళ్లటానికైనా వీలులేదు కదా! ఇంక అలా చెడితే చాలు, ఆడవాళ్ళు అంటే వాళ్లకు అంత చులకన. పైగా, అంటే పారిపోతారనే ఆలోచనతో నవ్వు తాలు, ఈలలు, కేరింతాలు, నేను లెక్క పెట్టకుండా నా మానాన నేనుంటే ఏం చేస్తారు? రెండురోజులతరవాత మళ్ళీ చూసేమను చూద్దాం!"

"ఊ! అయిందా నీ వుపన్యాసం! చెల్లి ఏడుస్తోంది! ఎత్తుకోపో!

"అందుకేగా! ఆడవాళ్ళు పుట్టింది! ఎంత చాకిరీ చేస్తున్నా ఆడది పుట్టగానే 'అయ్యో ఆడపిల్లా' అని పెదవి విరుస్తారు. యిప్పుడు అన్నయ్యకు చదువుకు మీరు ఎంత పంపుతున్నారో ఎప్పుడైనా లెక్క వేశారా? ఎందుకేస్తారూ? రేపు సంపాదించిపెడతాడు కదా అని."

"ఏడిశావులే! ఎవరన్నారని నువ్వు యిప్పుడు అలా అనటం? మాకు కొడుకైనా కూతురైనా ఒకటే."

"అవునులే యిద్దరు ఒకటే! నాకు తెలియదూ. మొన్న చీరకోనమంటే ఏమన్నావ్? యింట్లోవుండే ఆడముండకు కూడా మంచి బట్టలే కావాలంటే ఎట్లా, వాడు బట్టలు లేవని వ్రాశాడా? వాడికో 100 రూపాయలైనా వుంటేగాని నాలుగు బట్టలు రావు. అనలేదూ? నాకేగాని నాలుగు రోజులు జ్వరంవొస్తే యింట్లో వుంటుంది తమాషా, అప్పుడు పనికి మనిషి కావాలి, పిల్లను ఎత్తుకుంటానికి ఒక నౌకరు కావాలి. యింతమంది వున్నా నాన్నకు టైముకు వంట అవదుగా!"

"చాల్లే కట్టిపెట్టు నీ వాగుడు. నాన్న వొచ్చినట్లున్నారు. తలుపు తియ్యి."

"శారదా.....చిన్నా.....తలుపు....తలుపు"

"వస్తున్నా నాన్నా."

*　　*　　*

"ఏరా శంకరం ఏమిటి ఆలోచిస్తున్నావ్."

"ఏంలేదు! యిందాకటి విషయమే."

"కాదు. మన డాబామీదనుండి మనం

పిళ్లారిశెట్టి
అహల్యాదేవి

చూసుకుంటాం. వాడి కెందుకంటకి? మర్యాద కలవాళ్లట! అవుతే మనమే తక్కువవాళ్ల మన్నమాట!"

"మనలో మనమాట కాని శంకరం, కాలేజీవున్న రోజుల్లోగూడా బడి ఎగేసి పిట్టగోడమీద కూర్చొని వుంటావ్. మరి వాళ్లన్నిటికీ దొడ్డోకే రావాలిక దా! వాళ్లకు కష్టంకాదూ!"

"మన యింట్లో మనం కూర్చొన్నాం కాని వాళ్లయింటిలోకి వెళ్లలేదుగా!"

"యింక అలా అంటే నేను చెప్ప లేనురా!"

"నీకెందుకు నువ్వూరుకో, వారం రోజుల్లో యిక్కడినుంచి వాళ్లని లేవగొట్టకుంటే నన్ను మారుపేరుపెట్టి పిలు! ఏం!"

"పోనిస్తూ వాళ్లతో మనకేమిటి! అయినా ఏమిచేయాలనుకుంటున్నావ్. వాళ్లనిక్కడ నుంచి లేవగొటడానికి?"

"నీకు చెప్పకూడదులే పదా టైమైంది కాలేజికి"......

* * *

"అయితే నువ్వు యింట్లోవున్నది వంట చేసి పెట్టడాని కన్నమాట! ఆ ముండ దొడ్లో చేస్తున్న పనులేమన్నా చూస్తున్నావా? నీకు పిల బాధ్యత ఏమాత్రం లేనట్లుందే. యిట్లాంటి గొడవలొస్తాయనే యింకో యింటికోసమని రోజూ తిరుగుతునే వున్నాను. కాని యింతవరకు ఏదీ కనిపించలే. యింక సెలవన్నా పెట్టి యింటి కోసం అఘోరించాలి."

"ఇంతకు మీ రనేదేమిటి"

"అనేదేమిటా? నీ కూతురు ఆ రౌడీ వెధవతో ఉత్తరప్రత్యుత్తరాలు నడుపుతోంది. ఇప్పుడైనా తెలిసిందా, యింకా లేదా! అసలదేది."

"ఏం చెల్లెలొచ్చి తీసుకువెళ్ళింది."

"ఇంక దానిని బయటకు వెళ్లనివ్వవద్దు."

"ఉత్తరాలు వ్రాసి ఎవరిచేత పంపిస్తుందంటే? మన పిచ్చిగాని."

"ఏమో ఎవరిచేత పంపిస్తుందో నీకే తెలియాలి. పైకి ఏమీ ఎరగనట్టే వుంటారు! తూ...తూ...ఆడవాళ్లని నమ్మకూడదు."

"మీ రనవసరంగా మాటనలకండి. అసలు విషయం చెప్పితే అదొచ్చాక అడుగుతాను."

"నిన్న డాబామీద ఈ ఉత్తరం దొరికింది. చదువు నీకే తెలుస్తుంది. నేను పోతున్నా, తలుపేసుకో."

"ఏరా! శంకరం! నువ్వన్నట్లు వాళ్ళు వెళ్ళిపోయార్రా! యింతకూ నువ్వు ఏమి చేశావురా!"

"వెళ్లిపోయారు. పీడ వదలిపోయింది. యింతకి క్రొత్తవాళ్లు ఎవరొస్తారో!"

"ఇంతకీ ఏమిచేశావో చెప్పరా తొందరగా!"

"చెప్తా ఆగు మరి. రోజూ ఆముసలి పీనుగ డాబాఎక్కి పచార్లు చేస్తుంటాడు. ఒక రోజున ఆయన క్రిందకు వంగి ఏదో కాయితముచూచి మళ్లా పారేశాడు. నాకప్పుడు ఒక ఆలోచన తట్టింది. ఆ అమ్మాయికి ఒక ఉత్తరం వ్రాసినట్లు వ్రాసి పడేస్తే వాడు వచ్చినప్పుడుచూసి యీ యింటిలోవుంటే ఇంక తనకూతురు మానం దక్కదని ఇల్లుఖాళీ చేసిపోతాడని ఆపని చేశాను. తెలిసిందా!"

"ఒలేవాడివోయ్ యింతకీ ఏమని వ్రాశావేమిటి?"

"విను. ప్రియమైన శారదకు,

నువ్వు వ్రాసిన వుత్తరం చేరింది.

నువ్వువ్రాసినట్లు దొడ్డిగుమ్మం దగ్గర కొస్తాను. తలుపు తీస్తావుకదూ? ఇట్లు...నీ జగన్నాథం"

"జగన్నాథం ఎవరోయ్?"

"అసలు పేరువ్రాస్తే కొంప మునగదూ? అందుకనే మారుపేరు వ్రాశాను."

"ఇంతకీ పాపం ఆ అమ్మాయికి అనవసరంగా మచ్చ వచ్చింది. మనకీ అక్కచెల్లెళ్ళు వున్నారు. ఆమాత్రం తెలియదురా"

"చాల్లే నీవేదాంతం వినలేక ఛస్తున్నా! పద ఎక్కడికన్నా పోదాం" ★


# శాస్త్రీస్ హోటల్

చిక్‌పేట, ★ బెంగుళూరుసిటీ.

హోటల్ డీలింగ్స్:

ఆకర్షణీయము, సౌఖ్యవంతమైన గదులు,

పసందైన వంటకములు, సభ్యతగల నౌకర్లు.

# అతిమూత్రవ్యాధి వారం రోజులలో నెమ్మదించును

మూత్రంలో అధికంగా చక్కెరపోవుట అతిమూత్రవ్యాధిఅంటారు.(**Diabetes**) ఇది యెంత ఉపద్రవకరమైన వ్యాధిఅంటే, దీని పాలబడినవారు ఆరోజు కారోజు మృత్యువుకు ఆసన్నమౌతుంటారు. దీనికి డాక్టర్లు ఇన్సులిన్ ఇన్‌జెక్షన్ మాత్రమే కనిపెట్టారు. వాటివల్ల వ్యాధి పూర్తిగా నయం కానేకాదు. ఇన్‌జెక్షన్ల గుణము వున్నంతకాలం మాత్రం చక్కెర తాత్కాలికంగా నిలిచిపోతుంది. ఈజబ్బు లక్షణాలలో ముఖ్యమైనవి దాహం, ఆకలి తరచుగా చక్కెరతో మూత్రం బయలు వెడలటము. దురద మొదలైనవి. ఈ వ్యాధి ముదిరితే రాచపుండు, కురుపులు, కంటిపొర ఇతర చిక్కులు సంభవించును. వీనస్ ఛారమ్ ఆధునిక శాస్త్రంలో అద్భుతమైన చికిత్స. దీన్ని వాడటంవల్ల వేనకు వేలమంది మృత్యుముఖంనుండి బయటపడ్డారు దీన్ని వాడితే రెండవ లేక మూడవ రోజునుండే మూత్రంలో చక్కెర తగ్గించి అత్యధికమూత్రం గూడ నివారిస్తుంది. మూడు రోజుల తరువాత మీకు బాగా తేలికయిస్తుంది. దీనికి పత్యం లేదు. ఇన్‌జెక్షన్లు అవసరం లేదు. ఇంగ్లీషులో వివరములుగల కరపత్రానికి వ్రాయండి. ఉచితంగా పంపుతాము.

50 బిళ్లల బుడ్డి ఖరీదు రు. 6-12-0 లు

ప్యాకింగు పోస్టేజి ఉచితము

వీనస్ రిసెర్చి లేబరేటరీ,

పోస్టుబాక్సు నం. 587, కలకత్తా (A. P. W)

# నారసింహ లేహ్యము




బంగారు చేర్చబడినది. మేహము, నిక్కాక, నిస్సత్తువ, శుక్లనష్టమును హరించి బలమును, కాంతిని, వీర్యవృద్ధిని కలిగించు వరప్రసాదము—

20 తు॥ డబ్బి రు. 3-4-0 పోస్టేజి 15 అ.

పి. సి. ఏ. & కంపెని. "ఆయుర్వేదసమాజం"

పెరిగేపి-నెల్లూరు జిల్లా.

# కాంచన ద్వీపం

వెల 1-8-0

పోస్టుఖర్చులు ప్రత్యేకం.

ఆంధ్రగ్రంథమాల, మద్రాసు-1